గుండె పరీక్షల వైద్య శిబిరం విజయవంతం

• ప్రారంభించిన కలెక్టర్ విజయేందిర బోయి

శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 19: జనరల్ దవాఖాన మాతా శిశువి భాగం భవనంలోని ఆర్‌బీఎస్‌కే కేంద్రంలో హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నపిల్లల గుండెవ్యాధుల వైద్యశిబిరాన్ని కలెక్టర్ విజయేందిర బోయి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టార్ దవాఖాన కార్డియాల జిస్టు సుమన్ వ్యాస్ 78మంది పిల్లలకు గుండె వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మందికి తదుపరి చికిత్స అవసరమని గుర్తించారు. వీరికి హైదరాబాద్‌లోని స్టార్ దవాఖానలో అవసరమైన శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించనున్నట్లు హృదయ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. వీరిలో 10మంది చిన్నారులకు తప్పనిసరిగా గుండె శస్త్రచికిత్స చేయాలని గుర్తించారు. కార్యక్రమంలో డీఎం హెచ్‌వో పద్మ, జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ సంపత్‌కుమార్‌సింగ్, పీడీ యాట్రోక్ హెచ్‌వోడీ సురేశ్, డీఐఈవో పద్మజ, డీఈఐసీ మేనేజర్ దేవిదాస్, చిన్నపిల్లల వైద్యురాలు విద్య, ఆర్ బీఎస్‌కే సూపర్ వైజర్ సుభాశ్ చంద్రబోస్, నోడల్ ఆఫీసర్ ప్రవీణ్, స్టార్ దవాఖాన సీనియర్ మేనేజర్ పద్మాకర్, అసిస్టెంట్ మేనేజర్ అరుణ్‌కుమార్, ఆర్ బీఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకే సీఎం కప్

• నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్
• ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ ప్రారంభం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 19 : గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుందని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం పట్టణ సమీపంలోని డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు నిర్వహించిన సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవంబర్ మొదటి వారంలో సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిల్లో గెలుపొందిన క్రీడాకారులతో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, యువజన సర్వీసుల శాఖ సిబ్బంది సాయికుమార్, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలి..

పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్దూర్, కోస్గి మండలాల్లో అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ ఎల్‌ఆర్‌ఎస్ యాప్‌లో ఉత్పన్నమవుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, డీపీవో కృష్ణ, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఆర్ ఐలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రతి అంశాన్ని అప్‌లోడ్ చేయాలి

మరికల్, అక్టోబర్ 19 : పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు ప్రక్రియను ఆమె పరిశీలించారు. యాప్‌లో ప్రతి అంశాన్ని పరిశీలించి అప్‌లోడ్ చేయాలని సూచించారు. రెవెన్యూ, నీటి పారుదల, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పరిశీలించి ప్లాట్లను రెగ్యులరైజ్ చేయాలన్నారు. మహబూబ్‌నగర్ రోడ్డు మార్గంలోని రైతుబజార్ సమీపంలో 4.20 ఎకరాల్లో పలు ప్లాట్లకు సంబంధించి 30ఫీట్ల రోడ్డు వదిలేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలుంటే పరిష్కరించాలని టీపీవో కిరణ్‌కు సూచించారు. మండలంలో 1,800 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సమస్యలను తాసీల్దార్ జమీల్‌ను అడిగి తెలుసుకున్నారు. జిన్నారం రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న మండల కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని, ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ

జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలి

• పీయూ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య
• సౌత్‌జోన్, ఆల్ ఇండియా పోటీలకు పీయూ తైక్వాండో పురుషుల జట్టు

మాట్లాడుతున్న పీయూ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 19: క్రీడాకారులు జాతీయ స్థాయిలో పీయూకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పీయూ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య సూచించారు. శనివారం పీయూ స్పోర్ట్స్ విభాగంలోని ఇండోర్ స్టేడియంలో పాలమూరు యూనివర్సిటీ తైక్వాండో పురుషుల జట్టు ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడల్లో సాధించాలనే తపన ఉంటేనే రాణించగలమన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో పీయూ పురుషుల జట్టుకు ఉమ్మడి జిల్లా నుంచి జ్ఞానేశ్వర్, తరుణ్, కుమార్, సాయికుమార్ ఎంపికయ్యారు. వీరు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీలో నిర్వహించే ఆల్ ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని పీయూ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 21న పీయూలో కబడ్డీ మహిళలు, పురుషుల జట్టు ఎంపికలు ఉంటాయని పీడీ పేర్కొన్నారు.

ఓయూ ప్రొఫెసర్‌కు నివాళి: వ్యాయామ విద్యలో విశేషంగా కృషిచేసిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సత్యనారాయణ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి శనివారం పీయూలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, పీయూ పీడీ శ్రీనివాసులు, సత్యభాస్కర్ రెడ్డి పాలమూరు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ బాబులాల్, తైక్వాండో అధికారి వెంకటేశ్వర్, తెలుగు విభాగం అధ్యాపకుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

• ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, అక్టోబర్ 19: రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంలాంటివని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దరాజమూర్‌కు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో పేదకుటుంబం ఆడపిల్ల పెండ్లి చేయాలంటే అప్పు చేయాల్సి వచ్చేదన్నారు. ఆడబిడ్డల పెండ్లికి కుటుంబసభ్యులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో రూ.లక్షా116 ఆర్థిక సాయం అందించి ఆదుకుంటోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి పాల్గొన్నారు.

పక్కా భవనాలు నిర్మించాలి

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), అక్టోబర్ 19: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎమ్మెల్యే జీఎమ్మార్‌కు కొకుంట్ల నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. అద్దె భవనాల్లోనే ఎక్కువ కేంద్రాలు నిర్వహిస్తున్నారని, కేంద్రానికి వచ్చే పిల్లల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. అలాగే వెంకటగిరి వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ పాసింగ్ వంతెనను త్వరగా నిర్మించేందు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా 80, 81వ రైల్వే గేట్ వద్ద అండర్‌పాస్ వంతెనలు నిర్మించాలని వినతిలో పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారాన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియ చేయునది ఏమనగా, నా క్లయింట్ అయినటువంటి శ్రీ K.పవన్ కుమార్ గౌడ్ S/o కృష్ణయ్య వయస్సు 32 సంలు, వృత్తి : వ్యాపారం, R/o H.No. 8-90/1, శాంతి నగర్-2, మర్ల, మహబూబ్‌నగర్ జిల్లా వారు శ్రీ K. రాజారమేష్ S/o సంజీవ్ కుమార్, వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి : వ్యాపారం, R/o ఫ్లాట్ నెం.401, శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్, స్టేషన్ రోడ్, సుభాష్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా వారికి చెందినటువంటి పట్టభూమి సర్వే నెం. 229/1/2 మొత్తం భూమి విస్తీర్ణం ఎకరాలు 1-00 గుంటలు , బస్వాయిపల్లి గ్రామం, దేవరకద్ర మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో గల భూమి కొనుగోలు చేయుటకు కొంత మొత్తము రూపాయిలు బయనగా ఇచ్చి, భూమి విక్రయ ఒప్పందం చేసుకునియున్నారు. ఇట్టి భూమిపై ఎవరికైనా అభ్యంతరాలు కానీ, ఆక్షేపణలు కానీ, ఉన్నచో నేటి దినము నుండి (07) దినముల లోపు అభ్యంతరాలు తెలువవలెను. లేనిచో నా క్లయింట్ మిగతా మొత్తం రూపాయలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అర్హుడు. ఆపై ఎలాంటి అభ్యంతరాలు ఆక్షేపణలు ఉన్నా చెల్లనేరవు.
ఆస్తి షెడ్యూల్ : సర్వే నెం 229/1/2 మొత్తం భూమి విస్తీర్ణం ఎకరాలు 1-00 గుంటలు , బస్వాయిపల్లి గ్రామం, దేవరకద్ర మండలం, మహబూబ్ నగర్ జిల్లా.
ఉత్తరం: అరుణాచలం భూమి, **దక్షిణం:** సర్వే నెం. Solar Plant, **తూర్పు:** Road **పశ్చిమం:** అరుణాచలం భూమి.
SATISH KUMAR KULKARNI, Advocate
H.No.1-6-69/4, Station Road,Subhash Nagar,
Mahabubnagar. Cell 9000050685

ముగిసిన వాలీబాల్ పోటీలు

మూసాపేట, అక్టోబర్ 19: మండలంలోని వేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 68వ, పాఠశాల క్రీడా సమాఖ్య అండర్-17 బాల, బాలికల వాలీబాల్ పోటీలను నిర్వహించారు. శనివారం నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులు అద్భుత ప్రతిభను కనబరిచారు. పోటీల్లో బాలుర విభాగంలో మొదటి బహుమతి మహబూబ్‌నగర్, ద్వితీయ బహుమతి గద్వాల, తృతీయ బహుమతి నారాయణపేట, బాలికల విభాగంలో మొదటి బహుమతి మహబూబ్‌నగర్, ద్వితీయ బహుమతి నాగర్‌కర్నూల్, తృతీయ బహుమతి గద్వాల జట్లు సాధించినట్లు జీహెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ గౌడ్, నిరంజన్, వేణుగోపాల్, పరశురాం, వినోద్‌కుమార్, శశికళ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికలు

బహుమతులు అందజేస్తున్న ఎస్‌జీఎఫ్ సభ్యులు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 19: జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో శనివారం 68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికలు నిర్వహించారు. అండర్-14, 17 విభాగాల్లో ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 200మంది బాల, బాలికలు పాల్గొన్నట్లు ఎస్ జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి తెలిపారు. అలాగే స్టేడియం మైదానంలో ఉమ్మడి జిల్లాస్థాయి అండర్-14, 17 విభాగాల బాల, బాలికల ఎస్‌జీఎఫ్ ఆర్చరీ క్రీడా పోటీలు నిర్వహించారు. రెండు విభాగాలుగా నిర్వహించిన పోటీల్లో 9మంది క్రీడాకారులు గెలుపొందగా వారికి బహుమతులు అందజేశారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను వరంగల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు ఎస్ జీఎఫ్ సెక్రటరీ తెలిపారు. కార్యక్రమంలో వేణుగోపాల్, జగన్‌మోహన్ గౌడ్ శంకర్‌నాయక్, అర్చరీ కోచ్ జ్ఞానేశ్వర్, కరాటే మాస్టర్లు కృష్ణయ్య, వెంకటేశ్, ఇలియాస్ పాల్గొన్నారు.

నారాయణపేట విద్యార్థిని..

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రవంతి

నారాయణపేట, అక్టోబర్ 19 : ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి కరాటే పోటీలు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. నారాయణపేటకు చెందిన సన్‌షైన్ స్కూల్ విద్యార్థి ప్రవంతి ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన విద్యార్థిని ప్రవంతిని అభినందించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని సూచించారు.

గ్రామసభల్లో ఎంపిక చేయాలి

ధన్వాడ, అక్టోబర్ 19 : రాజకీయలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్‌గౌడ్, శివారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులను పెట్టి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికే వినియోగదారుల ఫోరం

• విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ నాగేశ్వరరావు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఫోరం చైర్మన్ నాగేశ్వరరావు

జడ్చర్ల, అక్టోబర్ 19: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఫోరం పనిచేస్తుందని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ నాగేశ్వరరావు తెలిపారు. శనివారం జడ్చర్లలోని విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల ఫోరం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ నాగేశ్వరరావు పాటు మెంబర్ ఫైనాన్స్ రామాంజనాయక్, ఎస్ఈ రమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అక్కడే పరిష్కారమయ్యేవాటిని అప్పుడే పరిష్కరించగా.. మిగతా వాటిని 45రోజుల్లోగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం ఫోరం చైర్మన్ మాట్లాడుతూ.. వినియోగదారులకు విద్యుత్ బిల్లులు, నూతన కనెక్షన్‌లు ఇవ్వకుండా ఆలస్యం చేస్తే, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తక్కువ, ఎక్కువ లోవోల్టేజీ వంటి తదితర సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదులు చేస్తే వాటిని 45రోజుల్లోగా పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 250 ఫిర్యాదులు అందగా.. వాటన్నింటిని పరిష్కరించినట్లు తెలిపారు. ఎక్కువగా బిల్లులపైనే ఫిర్యాదులు వస్తాయని తెలిపారు. ఫోరం పరిధిలో మొత్తం 11 సర్కిళ్లు ఉన్నాయని, ప్రతినెలా మూడుసార్లు ఫోరం సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. డివిజన్, సబ్‌డివిజన్, సర్కిల్ పరిధిలో సమావేశాలను నిర్వహించి వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. ఎస్ఈ రమేశ్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారందరికీ జీరో బిల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మన దగ్గర ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున మూడునెలలు ఆలస్యంగా.. జూన్‌నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో మొదట 98వేల మందికి జీరో బిల్లు వచ్చినట్లు తెలిపారు. వివిధ కారణాలతో జీరోబిల్ రాని వారు తమ దరఖాస్తులను ప్రజాపాలన కౌంటర్‌లో సరిచేసుకోగా మళ్లీ 28వేల మందికి జీరో బిల్లు వస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా జీరో బిల్లు రాకుంటే మున్సిపాలిటీలోని వారు మున్సిపల్ కార్యాలయం, గ్రామాల వారు ఎంపీడీవో కార్యాలయంలో సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అయితే చాలామంది ఒకే రేషన్‌కార్డు కలిగి ఉండి రెండుమూడు ఇండ్లు ఉంటే.. ఒకే కుటుంబానికి ఒకే రేషన్‌కార్డు ఉన్నవారు వేర్వేరు ఇండ్లలో నివాసాలు ఉంటే అలాంటి వారిలో ఒకరికి మాత్రమే జీరో బిల్లు వస్తుందని తెలిపారు. సమావేశంలో జడ్చర్ల డీఈ చంద్రమౌళి, సర్కిల్ ఎస్ఏవో వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఏవో గంగాధర్, జడ్చర్ల ఏడీఈ చంద్రశేఖర్, రాజాపూర్ ఏడీఈ నవీన్‌కుమార్, జడ్చర్ల ఏఈలు వెంకటయ్య, ఎర్రన్నతోపాటు డివిజన్ పరిధిలోని ఏఈలు, విద్యుత్‌శాఖ సిబ్బంది, వినియోగదారులు తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధి బాధ్యత ప్రజా ప్రతినిధులదే..

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 19: విద్యాభివృద్ధి చేసే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో 66మంది విద్యార్థులకు రూ.4.45లక్షలు ప్రోత్సాహక ఉపకార వేతనాలు అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం, రాజకీయ నాయకులు ముఖ్యంగా ఎమ్మెల్యేలు ఆలోచనచేస్తే విద్య, వైద్యంలో అద్భుతమైన ప్రగతిని సాధించొచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభిస్తున్నామని.. అందులో భాగంగానే ఈనెల 23న మహబూబ్‌నగర్ ఐటీఐలో ఏటీసీ శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు త్వరలో అనుమతులు రానున్నాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం 57ఎకరాల్లో 8 కోర్సుల్లో ఏర్పాటు చేస్తున్నామని దీనికింద జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహ పలకిడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ బాబు, అలూమ్నీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామేశ్వర్, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాదకద్రవ్యాలు నిర్మూలిద్దాం..

• మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 19: మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం.. మానవత్వాన్ని బతికిద్దాం అని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పీయూ ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో 'సురక్ష పోలీసు కళాబృందం', విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువే ధ్యాసగా క్రమశిక్షణతో లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలన్నారు. సమాజంలో అంతా కలిసికట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో మహబూబ్‌నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలనే ఎస్పీ జానకి సంకల్పాన్ని నెరవేర్చాలని కోరారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమాల సమాచారాన్ని సంబంధిత పోలీస్‌స్టేషన్, జిల్లా పోలీసు కంట్రోల్ రూం నెంబర్ 8712659360కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, డీఈవో రవీందర్, సీఎంవో బాలుయాదవ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నర్సింహా రెడ్డి రూరల్ సీఐ గాంధీనాయక్, విజయ్‌కుమార్, పీయూ ఫార్మసీ కళాశాల హెచ్‌వోడీ ప్రభాకర్ రెడ్డి, అకాడమిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ బషీర్, పీయూ అధ్యాపకులు శాంతిప్రియ, అర్జున్‌కుమార్, పోలీసు కళాబృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఈవో రవీందర్

శిశువు మృతిపై ఆరా..

జడ్చర్ల, అక్టోబర్ 19: జడ్చర్ల ప్రభుత్వ దవాఖానలో బుధవారం నాగసాలకు చెందిన కీర్తి కాన్పు కోసం రాగా.. పురిటిలోనే శిశువు మృతిచెందిన విషయంపై బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆరాతీశారు. దవాఖానకు వచ్చి సూపరింటెండెంట్ చంద్రకళతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్ సరైన సమాధానం చెప్పడం లేదని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బాధితురాలు ఆరు గంటల సమయం దవాఖానలో ఉన్నదని, దవాఖాన వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే శిశువు మృతి చెందాడని ఆరోపించారు. అదేవిధంగా గైనకాజిస్ట్ అందుబాటులో లేనందున శిశువు మృతిచెందాడని, దవాఖానలో సరైన సిబ్బంది లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. దవాఖానను సందర్శించిన వారిలో జెడ్పీవైస్ మాజీ చైర్మన్ యాదయ్య, సతీశ్, ఇంతి యాజ్, ప్రణీల్, కొండల్, కరాటే శ్రీను, రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

సూపరింటెండెంట్ తో మాట్లాడుతున్న నాయకులు

నిందితులకు జీవిత ఖైదు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 19: హత్యచేసిన కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధించడమే కాకుండా జరిమానా విధిస్తూ ప్యామిలీ కోర్టు, మూడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీదేవి తీర్పు వెల్లడించారు. 2019వ సంవత్సరంలో చిన్నచింతకుంటలో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో ఏ1 పాటిమిడి లలిత అలియాస్ రాధ, ఏ2 మధుగాని కురుమూర్తి శ్రీరంగాపూర్ మండలంలోని జానంపేటకు చెందిన నిందితులుగా నిర్ధారించి జీవిత ఖైదు, రూ.5వేలు జరిమానా విధించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకు అదనపు పీపీలు బాలస్వామి, నరేశ్‌కుమార్ కృషి చేశారు. ఈ కేసులో శిక్ష పడేవిధంగా పనిచేసిన సీసీకుంట ఎస్సై శేఖర్, పోలీసు సిబ్బందిని ఎస్పీ జానకి అభినందించారు.

బెస్ట్ స్కిప్ట్ రైటర్‌గా దీక్షిత

దీక్షితను అభినందిస్తున్న రాష్ట్ర ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ రమేశ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 19: రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో బెస్ట్ స్క్రిప్ట్ రైటర్‌గా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని దక్ష హైస్కూల్ విద్యార్థిని దీక్షిత ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం ఆమెను హైదరాబాద్‌లో రాష్ట్ర ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ రమేశ్ ప్రశంసాపత్రం, శాలువాతో అభినందించారు. దీక్షిత మరెంతో ఉన్నతంగా రాణించి జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో చాటాలని డీఈవో రవీందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఎంవో బాలుయాదవ్, డీఎస్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

• సీనియర్ సివిల్ జడ